

రంజాన్ వేళలు
ఇఫ్తార్ 6:24 గురువారం
సహర్ 4:55 శుక్రవారం

ఇంటర్ పరీక్షలకు 595 మంది గైర్హాజరు

కరీంనగర్ టౌన్, మార్చి 13: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బుధవారం నిర్వహించిన జనరల్, వొకేషనల్ పరీక్షలకు 595 మంది గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ విద్యాధికారి తెలిపారు. జనరల్ విభాగంలో 443, వొకేషనల్ విభాగంలో 152 మంది గైర్హాజరు అయ్యారన్నారు. జనరల్ విభాగంలో 16,082, వొకేషనల్ విభాగంలో 1125 మంది హాజరయ్యారని తెలిపారు.



'డేంజర్' ఐలాండ్

- కేబుల్ బ్రిడ్జి ఐలాండ్ వద్ద తరచు ప్రమాదాలు
- రాజీవ్‌రహదారిపై ఉండడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం

కరీంనగర్ క్రైం, మార్చి 13: కరీంనగర్ శివారులోని బైపాస్ రోడ్‌లో రాజీవ్‌రహదరిపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి ఐలాండ్ ప్రమాదకరంగా మారింది. రాజీవ్‌రహదారిపై 24 గంటలపాటు భారీగా వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న ఈ రహదారిపై వాహనాల రాకపోకలకు అవాంతరం లేకుండా ఎలాంటి స్పీడ్ బ్రేకర్లు ఉండవు. కరీంనగర్ శివారులో మానేరు వాగులో ఇటీవల నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని రాజీవ్‌రహదారితో కలిపే ప్రదేశంలో ఐలాండ్‌ను నిర్మించారు. ఈ ఐలాండ్ సమీపం వద్దకు వచ్చేవరకు కూడా రాత్రి వేళ వాహనదారులకు కనపడని విధంగా ఉంది. దీంతో ఐలాండ్ నిర్మాణం సమయంలోనే ఒక కారు ఐలాండ్ గోడలను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఇటీవల ఒక టాంకర్ ఐలాండ్‌ను ఢీకొని బోల్తాపడింది. దీంతో ఐలాండ్ ధ్వంసమైంది. ఐలాండ్ వద్ద రాత్రి సమయంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాజీవ్‌రహదారి మధ్యలో ఐలాండ్ ఉండడమే కాకుండా కేబుల్ బ్రిడ్జి నుంచి రోడ్డు నిర్మాణం నిబంధనల ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా నిర్మించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేబుల్ బ్రిడ్జి నుంచి వచ్చే రోడ్డు ఎత్తు ఒకేసారి తగ్గించటంతో వాహనాలు వేగంగా వచ్చి అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి.' కేబుల్ బ్రిడ్జి రోడ్‌ను కరీంనగర్ హౌసింగ్‌బోర్డు కాలనీ, మారుతీనగర్ చౌరస్తా వరకు పద్ధతిప్రకారం ఎత్తు తగ్గించుకుంటూ నిర్మించాల్సి ఉంది. రాజీవ్‌రహదారిని అనుసంధానం చేయాలనే ఉద్దేశంతో వందమీటర్లలోపే కేబుల్ బ్రిడ్జి నుంచి రోడ్డు ఎత్తును తగ్గించి రాజీవ్‌రహదారిని కలిపేలా నిర్మించి రోడ్ సేఫ్టీని, వాహనదారులు, ప్రజల భద్రతను గాలికివదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేబుల్ బ్రిడ్జి నుంచి రాజీవ్‌రహదారిని కలిపే రోడ్డును నిబంధనలు పాటించకుండా నిర్మించడంతో రోడ్డు ధ్వంసమైంది. రోడ్డుకు ఇరువైపుల గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. కేబుల్ బ్రిడ్జిపైన కూడా పగుళ్లు వచ్చాయి. వీటికి సదరు కాంట్రాక్టరు మరమ్మతులు చేశాడు. రాత్రి సమయాల్లో ఐలాండ్ వద్ద ఏ చిన్న ప్రమాదం జరిగినా రాజీవ్‌రహదారిపై ఇరువైపులా కిలోమీటర్ల దూరం వరకు వాహనాలు గంటల తరబడి నిలిచిపోతున్నాయి. ఐలాండ్ ప్రమాద కరంగా ఉందని వాహనదారులు, స్థానికుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.



కేబుల్ బ్రిడ్జి రోడ్డు



కేబుల్ బ్రిడ్జి ఐలాండ్‌ను ఢీకొని బోల్తాపడిన భారీ ట్యాంకర్(ఫైల్)



ఐలాండ్ వద్ద స్తంభించిన ట్రాఫిక్(ఫైల్)

అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయం

- ప్రధాని నరేంద్రమోదీ
- పీఎం సూరజ్ పోర్టల్ వర్చువల్‌గా ప్రారంభం

బగత్‌నగర్, మార్చి 13: భారతదేశ ప్రజలే నా కుటుంబమని, అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. బుధవారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసి, పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పీఎం సూరజ్ పోర్టల్‌ను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధికోసం పథకాలు అమలు చేస్తున్నామన్నారు. 30 కోట్ల మరుగుదొడ్లు, 30 కోట్ల మందికి ఫ్రీ గ్యాస్ కనెక్షన్‌లు, నాలుగు కోట్ల మందికి పీఎం అవాస్ యోజన కింద ఇళ్లు ఇచ్చామని, రాబోయే రోజుల్లో పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందిన వారితో మాట్లాడారు.



పారిశుధ్య కార్మికుడికి కిట్ అందిస్తున్న ఎంపీ బండిసంజయ్‌కుమార్, కలెక్టర్ పమేలా సత్పతి

● కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీ బండి సంజయ్‌కుమార్

దేశ ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్ విధానం ద్వారా సూరజ్‌పోర్టల్‌ను ప్రారంభించిన అనంతరం ఎంపీ బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథ కాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నారు. పేదలను దుకాణాల యజమా నులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్రం ముందుకు వెళుతుందన్నారు. అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. పలు పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు చెక్కులు అందించారు. పారిశుధ్య కార్మికులకు కిట్లను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సెంట్రల్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ డిప్యూటీ సెక్రెటరీ విజయ్‌కుమార్, టీజీఎం జీఎం డి రమేష్, ఎంటీసీ సీఈవో అలోక్‌కుమార్, యూబీఐ డీజీఎం అపర్ణరెడ్డి, అంజనేయులు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి సుజాత, సంక్షేమ అధికారి సరస్వతి, కిషన్‌స్వామి పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సుభాష్‌నగర్, మార్చి 13: హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న, కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా హమాలీ ఫెడరేషన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీ కార్మికులు, అంసఘటిత రంగ కార్మికులను ఒకే గొడుగు కిందకి తీసుకువచ్చి సమగ్ర చట్టం చేయాలన్నారు. హమాలీ కార్మికులందరికి పెన్షన్, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రైల్వే హమాలీలుగా పనిచేస్తున్న కార్మికులకు రైల్వేశాఖలో ఉద్యోగాలు ఇచ్చి వారికి ఐడీ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన ప్రతి హమాలీ కార్మికుడికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాతోపాటు వారి ఇంటిలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్‌లో ఒక ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని, వారి పిల్లలకు కార్పొరేట్ విద్య, వైద్య సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కాసెట్టి లక్ష్మయ్య, గాండ్ల రమేశ్, పిట్టల శ్రీనివాస్, జిల్లా హమాలీ ఫెడరేషన్ నాయకులు జక్కుల ఆగయ్య, పరశురాములు, శ్రీనివాస్, ఓరుసు కొమురయ్య, ఎల్లయ్య, రాజయ్య, అంజయ్య, శంకరయ్య, రాములు, ఎల్లయ్య, పెంచాల సంపత్ పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష కోట్ల దోపిడీ

- బీఆర్ఎస్‌కు అభ్యర్థులే కరువు
- స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లించారు
- ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండిసంజయ్‌కుమార్

కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్ లక్ష కోట్లు దోపిడీ చేశారని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్‌కు ప్రతీది చిన్న సమస్యగానే కనిపిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేద ని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమా దకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చిందని తెలిపారు. అంత పెద్ద సమస్యను చిన్న సమస్యగా చిత్రీకరిస్తారా అని ప్రశ్నించారు. రాజకీ యాల్లో బూతుకు కేసీఆర్ కేరాఫ్ అడ్రస్ అని ఎద్దేవా చేశారు.

● పార్లమెంట్‌లో మాట్లాడి ఏం సాధించారు..

పార్లమంట్‌లో వినోద్‌కుమార్ 106 సార్లు మాట్లాడి ఏం సాధించారన్నారు. ఆయన దోచుకుని కేసీఆర్ కుటుంబానికి దోచి పెట్టాడని విమర్శించారు. కరీంనగర్-వరంగల్, కరీంనగర్-జగిత్యాల, ఎల్కతుర్తి- సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణకు నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. రోడ్ల విస్తరణ కోసం కేంద్రాన్ని ఒప్పించి ఐదు వేల కోట్ల రూపాయలు నిధులను తీసుకువచ్చి జాతీయ రహదారులను నిర్మిస్తున్నామన్నారు. తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జికి 154 కోట్ల రూపాయలు మంజూరు చేయించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యంతోనే ఆర్వోబీ నిర్మాణం ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉందన్నారు. పార్లమెంట్‌లో మాట్లాడి ఏం సాధించారని శాతవాహన యూనివర్సిటీకి 12బి హోదా, ఎస్సారార్‌కు అటానమస్ హోదా ఎందుకు తీసుకు రాలేదని ప్రశ్నించారు. కరీంనగర్‌లో వాళ్లకు ప్రైవేట్ మెడికల్ కళాశాల ఉందని ప్రభుత్వ మెడికల్ కళాశాల రాకుండా అడ్డుకున్నారన్నారు. తెలంగాణలో 21 మెడికల్ కళాశాలలకు అనుమతి ఇచ్చింది కేంద్రం కాదా అని ప్రశ్నించారు. గ్రామాల వారీగా మీరు చేసిన అభివృద్ధి ఏమిటో వివరించే దమ్ముందా అని అన్నారు.

● రైతు భరోసా ఎందుకివ్వడం లేదు..

రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఆరు గ్యారెం టీలకు ఆమోదం తెలపక పోవడం సిగ్గుచేటన్నారు. మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, కైలు రైతులకు భరోసా ఎందుకుకివ్వలేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలపై మోసంచేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్‌కు పట్టిన గతేపడుతుందన్నారు. సాగునీటి విడుదలలో జాప్యం వల్ల రైతుల పంటలు ఎండిపోతున్నాయన్నారు. అధికారుల తీరు వల్లే రైతులు నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కేసీఆర్‌ను తిడుతూ రసమయి పాడిన పాటను సభలో ప్లే చేస్తే బాగుండేదన్నారు. రసమయి బాగోతం, అవినీతి, అక్రమాలపై తమ పార్టీ నేతలు వివరాలు సేకరిస్తున్నారన్నారు. రసమయిపై మాట్లాడి తన స్థాయిని తగ్గించుకోలేనని, ఆ వ్యవహారం పార్టీ చూసుకుంటుందన్నారు. బండి సంజయ్ పక్కా లోక ల్ అని, కరీంనగర్‌పై మాట్లాడే హక్కు తనకే ఉందన్నారు. వినోద్‌కుమార్ వలస పక్షి అని విమర్శించారు. మోదీ ప్రధానిగా లేని భారతదేశాన్ని ప్రజలు ఊహించుకోవడం లేదన్నారు. తెలంగాణలో బీజేపీ 12 నుంచి 17 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు బాస సత్యనారాయణ, వాసాల రమేష్, మేకల ప్రభాకర్, ప్రవీణ్, పెద్దపల్లి జితేందర్, కన్న క్రిష్ణ, శివరా మకృష్ణ, కొలగాని శ్రీనివాస్, బండ రమణారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి ఎంపీ బండిసంజయ్‌కుమార్

భూదాన్ భూములపై ఎందుకు మాట్లాడడం లేదు..

వినోద్‌కుమార్ నిజాయితీ పరుడైతే 500 కోట్ల విలువైన భూదాన్ భూముల స్వాధీనంపై కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బోయినపల్లిలో భూముల కొనుగోలు వ్యవహారంపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కేసీఆరే పెద్ద అవినీతిపరుడని, కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహకార కుంభకోణాల్లో భాగస్వామి అన్నారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్‌మోహన్ సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయమన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. రాజీనామాకు రెండు రోజుల గడువు కావాల ని బయటకు వచ్చి తెలంగాణ కోసం రాజీనామా చేశానని డ్రామాలు చేశాడన్నారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో భద్రాచలంలోని ఏడు మండలాలు ఏపీలో విలీనానికి ఓకే చెప్పిందే కేసీఆర్ అన్నారు. ఏడు మండలాలు పోతే పోనీ.. తెలంగాణ వస్తుంది కదా అన్నారు. పాత సెంటిమెంట్‌ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నారన్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూకబ్జాల బాగోతం వెలుగులోకి రావడం, ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా అన్నారు. కేంద్రం స్మార్ట్‌సిటీ కింద 196 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కింద అదనంగా 196 కోట్లు ఇవ్వాల్సిఉన్నా ఎందుకు ఇవ్వలేదన్నారు. స్మార్ట్ సిటీ నిధులను ఎందుకు దారి మళ్లించారని కేంద్రం 2019, 2020లో రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు. తక్షణమే మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయాలని కేంద్రం హెచ్చరించిందన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో ఇదే విషయంపై నాటి మున్సిపల్ శాఖ అధికారులను నిలదీశానన్నారు. వారం రోజుల్లో నిధులు జమచేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరిస్తే నిధులు విడుదల చేశారన్నారు.

అడిషనల్ డీసీపీ బదిలీ

కరీంనగర్ క్రైం, మార్చి 13 : కరీంనగర్ అడిషనల్ డీసీపీగా పనిచేస్తున్న సి రాజు రామగుండం కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ నియామించలేదు.

● ముగ్గురు సీఐలు..

కమిషనరేట్ పరిధిలోని ముగ్గురు సీఐల బదిలీలు జరిగాయి. కరీంనగర్ టూ టౌన్ సీఐ ఓ రమేష్ బదిలీ అయ్యారు. మల్టీజోన్-1 కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆయనకు ఆదేశాలు జారీ అయ్యాయి. కరీంనగర్ సీసీఎస్‌లు పనిచేస్తున్న సీఐ పి విజయ్‌కుమార్‌ను కరీంనగర్ టూటౌన్ సీఐగా నియమించారు. హుజూరాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్‌ను మల్టీజోన్-1 కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఆయన స్థానంలో హుజురాబాద్ సీఐగా పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న రాంబాబును నియమించారు. కరీంనగర్ సీసీఎస్ సీఐగా మంచిర్యాల టౌన్ సీఐగా పనిచేస్తున్న ఎస్సీ రవీందర్‌ను నియమించారు. ఈ మేరకు మల్టీజోన్-1 ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రత్యేక అధికారులకు చెక్ పవర్ వచ్చేనా?

- నిధులు లేక ఇబ్బందులు
- గ్రామాల్లో సమస్యల తిష్ఠ

తిమ్మాపూర్, మార్చి 13: గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం జనవరితో ముగిసింది. దీంతో ఫిబ్రవరి 2 నుంచి గ్రామాలకు గెజిటెడ్ హోదా ఉన్న అధికారులను ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించింది. ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకుని నెల రోజులు గడిచినా వారికి చెక్‌పవర్ ఇవ్వలేదు. దీంతో నిధులు లేక గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టెందుకు ప్రతినెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేస్తున్నాయి. ఈ నిధులను గతంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు వారికి ప్రభుత్వం కల్పించిన చెక్ పవర్‌ను ఉపయో గించుకొని వినియోగిం చుకొనే వారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారులకు చెక్ పవర్ లేకపోవడంతో ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. పీఎఫ్ ఎం ఎస్ నిధులు సంబంధించి డిజిటల్ కీ ఇవ్వా ల్సి ఉండగా ఇప్పటి వరకు ఇవ్వక పోవడంతో గ్రామాల్లో అభి వృద్ధి పనులకు అటంకం కలుగుతుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శికి, ప్రత్యేక అధికారికి కలిపి జాయింట్ చెక్‌పవర్ కల్పిస్తామని ప్రభు త్వం చెప్పింది. అది ఇప్పటికి అమలు కాకపోవడంతో ఇబ్బ ందులు ఎదురవుతు న్నాయి.



మహాత్మానగర్‌లో పాడైన బోరును మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

● నిర్వహణ భారం..

మండలంలో 23 గ్రామా పంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయ తీల్లో నిత్యం పారి శుధ్య పనులు చేయాల్సి ఉంటుంది. కార్మికులకు, సిబ్బందికి జీతభత్యాలు ప్రతి నెలా ఇవ్వాల్సిందే. ట్రాక్టర్ల వాయిదాలు, వీధి దీపాల ఏర్పాటు, విద్యుత్ బిల్లులు, ఇతర మరమతులకు డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో గ్రామాల్లో నీటి సమస్య ఎక్కువగా ఉంది.

గ్రామాల్లో ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం

- విజయ్ కుమార్, ఎంపీడీవో, తిమ్మాపూర్



ప్రస్తుతానికి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. పంచాయతీ కార్యదర్శులు, తమ సిబ్బందితో, స్థానిక నాయకులు, ప్రజల సహకారంతో పనులను పూర్తి చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు. ప్రత్యేక అధికారులకు, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు జాయింట్ చెక్ పవర్, డిజిటల్ కీ కొసం ఉన్నతాధికారులకు కావలసిన అన్ని పత్రాలు సమర్పించాము. త్వరలో చెక్‌పవర్ వచ్చే అవకాశం ఉంది.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30	శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35	PVR ఎస్2 నోము - మల్లాపూర్ 10.20PM	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,4.30,7.30,10.35	స్కైమాల్ - సనత్‌నగర్ 1.00PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM	టివోలి - సికింద్రాబాద్
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM	Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM	సినిమాస్ - బాలానగర్ 10.50PM	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM	Cinépolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM	సినిమాస్ - చందానగర్ 10.50PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM	Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM	సినీటౌన్ - మియాపూర్ 1.45PM	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.15PM	Cinépolis సుధా - శాలిబండ 1.40PM		మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM	Cinépolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM	ఏసియన్ సత్యం - అమీర్‌పేట 10.25,1.15,7.15,10.20		
	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30		

వరంగల్	సాయిబాలాజీ - సత్తుపల్లి	సారథి పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్	రామకృష్ణ 70 - షాద్‌నగర్	శ్రీనివాస - చౌటుప్పల్	**మెదక్**
రాధిక ఎ/సి - వరంగల్	సీతారామ - మణుగూరు	చంద్ర 70 - ధర్మపురి	పరమేశ్వరి - కొత్తకోట	లక్ష్మి 70ఎంఎం - మాల్	సాయిదత్త - మెదక్
జెమిని 70 - వరంగల్	కళాంజలి - ఇల్లందు	శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్	పార్థసారథి - కల్వకుర్తి	మల్లీశ్వరి - తిరుమలగిరి	శ్రీనివాస - సిద్దిపేట
అమృత 70 - హన్మకొండ	వెంకటరామ 70 - తల్లాడ	ఎస్.ఆర్ సినిమాస్ - మంథని	వనయాంబ - ముక్తిపాడు	వసుంధర - భువనగిరి	నటరాజ్ - సంగారెడ్డి
శ్రీకృష్ణ క.మం - జనగాం	వాసవి 70ఎంఎం - మధిర	**నిజామాబాద్**	భువనేశ్వరి 70 - ఐజ	పద్మావతి - దామరచర్ల	మహేశ్వరి - సదాశివపేట్
జయశ్రీ - నర్సంపేట్	శివం 70 ఎ/సి - సారపాక	దేవి 70 - నిజామాబాద్	రాఘవేంద్ర - మక్తల్	వెంకటరమణ - నేరేడుచర్ల	మోహన్ - జహీరాబాద్
ఆనంద్ - భూపాలపల్లి	బాలాజీ - కల్లూరు	ప్రియా డీలక్స్ - కామారెడ్డి	వెంకటేశ్వర - కొల్లాపూర్	విజయలక్ష్మి - నాంపల్లి	తిరుమల ఎ/సి - గజ్వేల్
కాకతీయ 70 - పరకాల	లక్ష్మీశ్రీనివాస ఎ/సి - అశ్వారావుపేట	వెంకటేశ్వర - బాన్సువాడ	రాఘవేంద్ర - దేవరకద్ర	వెంకటేశ్వర 70 - కోదాడ	సాయి డీలక్స్ - నర్సాపూర్
రామకృష్ణ - తొర్రూర్	**కరీంనగర్**	పరమేశ్వర - బిచుకుంద	వెంకటేశ్వర - ఆమనగల్	అంబిరెడ్డి 70 - ఆలియా	వెంకటేశ్వర - నారాయణఖేడ్
లక్ష్మి ఎ/సి - మరిపెడ	శివ - కరీంనగర్	శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట	శ్రీనివాస 70 - కద్తల్	వెంకటేశ్వర 70 - వలిగొండ	**రంగారెడ్డి**
బాలాజీ ఎ/సి - ములుగు	ప్రతిమ - కరీంనగర్	వెంకటేశ్వర - పిట్లం	రమణ - నాగర్‌కర్నూల్	**ఆదిలాబాద్**	సినీమ్యాక్స్ - వికారాబాద్
వెంకటేశ్వర 70 - చేర్యాల	శ్రీనివాస - గోదావరిఖని	వెంకటేశ్వర - దర్పల్లి	**నల్గొండ**	నటరాజ్ - ఆదిలాబాద్	శ్రీతిరుమల ఎ/సి - తాండూరు
మోహన్ 70 - కె.సముద్రం	బాలాజీ - జగిత్యాల	బృందావన్ - ఆర్మూర్	నటరాజ్ - నల్గొండ	జెమిని - మంచిర్యాల	శారద ఎ/సి - పరిగి
సూర్య క.మం. - నెక్కొండ	నటరాజ్ - సిరిసిల్ల	రామప్రతాప్ - నాగిరెడ్డిపేట	రాఘవ - మిర్యాలగూడ	తిరుమల ఎ/సి - నిర్మల్	మణికంఠ - చేవెళ్ళ
మోహనరంగ - పసర	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	**మహబూబ్‌నగర్**	ఈశ్వర్ మూవీ - సూర్యపేట	రామకృష్ణ - బెల్లంపల్లి	**రాయచూర్**
లక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్	వెంకటేశ్వర క.మం - హుస్నాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యపేట	వెంకటరమణ - కాగజ్‌నగర్	పద్మనాభ - రాయచూర్
దుర్గ 70 ఎ/సి - బోనకల్	కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల	వెంకటేశ్వర 70 - గద్వాల్	విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ	మహానంది - లక్సెట్టిపేట	శరణబసవేశ్వర - సింధనూర్
ఖమ్మం	సంగీత 70 - పెద్దపల్లి	దేవి 70ఎంఎం - జడ్చర్ల	విష్ణురాం ఎ/సి - కోదాడ	కమల ఎ/సి - బైంసా	లక్ష్మి 70ఎంఎం - దేశాయిక్యాంప్
ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం	అన్నపూర్ణ - హుజూరాబాద్	మనోహర్ - నారాయణపేట్	సుజన ఎ/సి - చిట్యాల	శ్రీనివాస - చెన్నూర్	చంద్రహాస్ 70 - గంగావతి
పూర్ణ - కొత్తగూడెం	మురళి డీలక్స్ - జమ్మికుంట	సాయిరాం 70 - అచ్చంపేట	రామకృష్ణ - నకిరేకల్	వెంకటేశ్వర - మంచిర్యాల	స్మార్ట్‌మూవీస్ - సిర్పూర్‌జంక్షన్
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ		మనోజ్ - దేవరకొండ	పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్	

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.45pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.10am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్2 నోము - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM	తాళ్కూరి - ఇసిఐఎల్ 2.00PM
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
PVR గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.20pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm	సినిమాస్ - బాలానగర్ 4.30pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.10pm	సినిమాస్ - చందానగర్ 4.20pm
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm	సినీటౌన్ - మియాపూర్ 10.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.45
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm	స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.50pm	టివోలి - సికింద్రాబాద్ 11.00am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 1.30pm
సుధా - శాలిబండ 8.05pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25pm

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
PVR ఎస్2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	PVR వేణు - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	PVR జేఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యపేట	జిహెచ్‌ఆర్ - కోదాడ / మిరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30

- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
- PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
- PVR ఎస్2 నోము - మల్లాపూర్ 1.30pm
- INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
- INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20am
- Cinépolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
- మీరజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రేపటి నుండి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	ఈశ్వర్ - అత్తాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30	BR హైటెక్ 70 - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
తాళ్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	సూపర్ 70ఎంఎం - బాలాపూర్
	ముకుంద్ - మేడ్చల్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm	స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,7.45,11.00	సినిమాస్ - బాలానగర్ 10.00,4.15,10.30
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.25,7.40,10.55	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.50,11.05	సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.05,1.20,7.35,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,7.45,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.50,1.05,7.45,11.00	సుధా - శాలిబండ 10.00,1.40,4.25,10.50	మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,5.00,7.00
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,4.25,7.40,10.55	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,7.45,11.00	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,4.15,7.15,10.15
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.25,1.40,7.45,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.15,1.10,7.30,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,9.30
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి 10.10,4.50,11.05	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.55,1.35,7.30,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,7.45,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.30,10.10	షా షహెన్‌షా - చింతల్ 2.15pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 10.00,4.15,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.15,4.20,7.35,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,4.20,7.35,10.50		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.30,7.30,10.20

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM	తాళ్కూరి - ఇసిఐఎల్ 11.00AM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.35PM
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15PM	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00PM	సినిమాస్ - బాలానగర్ 1.50PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50PM	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.40PM	సినిమాస్ - చందానగర్ 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.15PM	INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00PM	సినీటౌన్ - మియాపూర్ 2.00PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15PM	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.15PM	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM	మంత్రామాల్ - అత్తాపూర్ 11.15AM	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.50PM	సుధా - శాలిబండ 12.00PM	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 8.05PM	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.25PM	స్కైమాల్ - సనత్‌నగర్ 2.15PM
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 8.15PM	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.10PM	టివోలి - సికింద్రాబాద్ 1.00PM
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి 1.45PM	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.25PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00AM	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 4.00PM
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 7.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.35PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25PM	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
PVR ఎస్2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	PVR వేణు - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	PVR జేఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యపేట	జిహెచ్‌ఆర్ - కోదాడ / మిరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30AM	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
తాళ్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM	11.00,2.00,6.00,9.00

- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
- PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
- PVR ఎస్2 నోము - మల్లాపూర్ 4.50pm
- INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
- ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
- మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

సాయిరాం 70 - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూరు	నారాయణ 70 - హుసనాబాద్	రాజశ్రీ 70 - రాయికల్
తిరందాస్ 70 - కరీంనగర్	నేషనల్ 70 - కల్వకుర్తి	తారా 70 - మెట్పల్లి	శ్రీకృష్ణ 70 - మర్పల్లి
నటరాజ్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - చొప్పదండి	శాంతామహల్ - తాండూర్	హరిహర - జమ్మికుంట
శ్రీనివాస 70ఎంఎం - మహబూబ్‌నగర్	భవాని 70 - కొత్తకోట	జయ డీలక్స్ - పరకాల	పద్మలక్ష్మి - అచ్చంపేట
	శ్రీనివాస 70 - వనపర్తి	సాయిదత్త 70 - మెదక్	భారతీయ క.మం - వర్ధన్నపేట
అలంకార్ - సూర్యాపేట	రేణుక 70 - కారేపల్లి	సినీమ్యాక్స్ - జహీరాబాద్	అమర్ ఎ/సి - గంగావతి

NAVODAYA PICTURES 9505093322, 9848028739

BHIMAA SHIVA THANDAVAM **నేడే చూడండి**



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.20,1.25,4.40,7.40,7.25,10.25	ప్రిస్టేన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40	ఎస్2 నోము - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50	స్కైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10	సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10	సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10	సినీటౌన్ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00	సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30	టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	లక్ష్మి - కర్మన్‌ఘాట్ 6.15,9.30	శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	లక్ష్మి క.మం 70 ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

వినోద్ కబ్జాలపై కేసీఆర్ మాట్లాడరేం?

- బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలు
- ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు..

బీఆర్ఎస్ గతే పడుతుంది: బండి సంజయ్



కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్వాహా చేసిన రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూములపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూ కబ్జాల బాగోతం ఇటీవల వెలుగులోకి రావడం.. ఫలితంగా ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆరే పెద్ద అవినీతి పరుడని.. కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహారా కుంభకోణాల్లో ఉన్నారని సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయాలని కోరింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అప్పుడు రాజీనామా చేసిన కేసీఆర్.. తెలంగాణ కోసమే చేశానని డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చినా.. అందుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే పడుతుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడితున్నట్టు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీష్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీష్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరుపున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న

ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి?



నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు

ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్‌రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గమధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉద్రిక్తత మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్ధన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పటాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తామ"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీభవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కమీష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు.. వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పామైపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరిపింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యరిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.





రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమీర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలింగే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.

రసమయి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

-బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

భగత్‌నగర్, మార్చి 13: కరీంనగర్ కదనభేరి సభలో రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. బీజేపీలోకి రానీయలేదనే అక్కసుతోనే బండి సంజయ్‌పై రసమయి అవాకులు పేలుతున్నారన్నారు. దళిత భూములను ధనవంతులకు కట్టబెట్టాడన్నారు. కళాకారుల ఉద్యోగాలను అమ్ముకున్న చరిత్ర రసమయిదన్నారు. మానకొండూర్ నియోజక వర్గంలో రసమయి అరాచకాలను, కుట్రలను ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి ఎన్నో కుటుంబాల్లో చిచ్చులు పెట్టారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కోసం బండిసంజయ్ చుట్టు తిరిగింది నీవు కాదా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బండి సంజయ్ 2 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. ఎన్నికల్లో ఓడితే రాజకీయాల నుండి తప్పుకుంటానని ప్రకటించిన దమ్ము ఉన్న నాయకుడు బండి సంజయ్ అని ఆ సవాల్‌ను స్వీకరించే దమ్ము మీకుందా అని ఎస్.కుమార్ ప్రశ్నించారు.

బండి సంజయ్‌ని విమర్శిస్తే సహించేది లేదు

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌ను విమర్శిస్తే సహించేది లేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు అన్నారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రసమయి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు.

మెడికల్ కాలేజీలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్,మార్చి 13: జిల్లాలోని కొత్తపల్లిలోగల ప్రభుత్వ వైద్యకళాశాలలో కాంట్రాక్టు పద్దతిన ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ వైద్యకళాశాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు దాడి

-ఒకరికి తీవ్రగాయాలు

సుభాష్‌నగర్, మార్చి 13: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ వాగులో మంగళవారం రాత్రి అదే గ్రామానికి చెందిన అనిల్, హరికృష్ణలపై ట్రాక్టర్ యజమాని సంపత్, శ్రీనివాస్‌లు దాడి చేసి గాయపరిచారని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు. బాధితులు బుధవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మంగళవారం రాత్రి వాగులో ట్రాక్టర్‌తో సంపత్, శ్రీనివాస్‌లు ఇసుకను రవాణా చేస్తుండగా అడ్డుకునే ప్రయత్నంలో అనిల్, హరికృష్ణలను ట్రాక్టర్‌తో ఢీకొట్టి గొడ్డలితో దాడి చేసినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. తలకు తీవ్రగాయాలైన అనిల్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



మారం జగదీశ్వర్‌ను సన్మానిస్తున్న జిల్లా టీఎన్‌జీవో నాయకులు

సుభాష్‌నగర్, మార్చి 13: టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై జిల్లాకు మొదటిసారి వచ్చిన మారం జగదీశ్వర్‌ను జిల్లా టీఎన్‌జీవో సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. బుధవారం టీఎన్‌జీవో ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మారం జగదీశ్వర్ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి కిరణ్ కుమార్‌రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు రాజేశ్‌భరద్వాజ్, జిల్లా మహిళ జేఏసీ చైర్మన్ ఇరుమల్ల శారద, సబిత, సునీత, సరిత, విజయలక్ష్మి, నేరెళ్ళ కిషన్, సుమంత్‌రావు, మల్యా రాజేశ్వర్‌రావు, జగన్, కొండయ్య, రాజేంద్రప్రసాద్, అభిషేక్‌రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామస్వామి పాల్గొన్నారు.

మహారాష్ట్ర కోర్టుకు హాజరైన ఎమ్మెల్యేలు

కరీంనగర్ టౌన్, మార్చి 13: బాబ్లీ కేసులో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, ప్రకాశ్‌గౌడ్, చింతకుంట విజయరమణారావులు బుధవారం మహారాష్ట్రలోని బిలోలి సెషన్ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ఏడారిగా మారితే చూస్తు ఉండలేక బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టి ఆందోళన చేశామన్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత చంద్రబాబుతో కలిసి మరో 14 మంది ఆందోళనలో పాల్గొనడం జరిగిందన్నారు. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారన్నారు.

వీణవంక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌బీ, ఇంటలిజెన్స్ అధికారుల తనిఖీలు?

వీణవంక,మార్చి13: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఎస్బీ, ఇంటలిజెన్స్ పోలీస్ అధికారులు తనిఖీలు చేసినట్టు సమాచారం. 'పోలీస్ స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరిగేనా' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో బుధవారం కథనం ప్రచురితం కాగా అధికారులు స్పందించినట్లు తెలిసింది. పోలీస్‌స్టేషన్‌లో తనిఖీలు చేపట్టడంతో పాటు సిబ్బందిని ప్రశ్నించినట్లు తెలిసింది. కొంత కాలంగా వివిధ కేసులలో పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వారి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఇటీవల అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డ ట్రాక్టర్ల కేసుల వివరాలు, పోలీస్‌స్టేషన్‌లో ఎక్కువ కాలంగా పనిచేస్తున్న సిబ్బంది వివరాలు సేకరించినట్టు సమాచారం. బొంతుపల్లిలో బెల్టుషాపు నిర్వాహకుడి నుంచి దాదాపు ఐదు వేల రూపాయలు తీసుకున్నాక మద్యం సీసాలు తీసుకుపోవడంతో పాటు కేసు నమెదు చేసినట్టు ఆరోపణలున్నాయి. అయితే అధికారులు తనిఖీలతో వదిలేస్తారా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటారోననే చర్చ జరుగుతోంది.

నేడు సైదాపూర్ మండలంలో మంత్రి పొన్నం పర్యటన

సైదాపూర్, మార్చి 13: సైదాపూర్ మండలంలో బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి కార్యాలయంతో పాటు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంత సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వరద కాలువకు నీరు విడుదల చేయాలి

గంగాధర, మార్చి 13:వరద కాలువకు నీరు విడుదల చేసి పంటలను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన గంగాధరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు నీళ్లతో కలకలలాడిన కాలువ నేడు వెలబోయిందన్నారు. రెండురోజుల్లో నీరు విడుదల చేయకుంటే రైతులతో ఆందోళనలు చేపడుతామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నవీన్‌రావు, ఎంపీటీసీ ద్యావ మధుసూదన్‌రెడ్డి, తూం మల్లారెడ్డి, కంకణాల విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

శంకరపట్నం,మార్చి13: శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు ఆలయంలో ఆలయ ఈవో సుధాకర్ పర్యవేక్షణలో బుధవారం హుండీ లెక్కింపు చేపట్టారు. టికెట్ల ద్వారా రూ.1,90,211, వేలం పాటల ద్వారా రూ. 2,22,000 రాగా మొత్తం రూ. 4,04,204 ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు. బంగారం 20 గ్రాములు, వెండి 266 గ్రాములు స్వామివారికి కానుకలు వచ్చాయని, లెక్కించే క్రమంలో అమెరికన్ డాలర్లు కూడా దర్శనమిచ్చాయి. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మురళీధరచార్యులు, మాధవాచార్యులు, ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో ఆర్టీసీ బస్ సౌకర్యం

సైదాపూర్, మార్చి 13: సైదాపూర్ మండలంలోని ఎక్లాస్‌పూర్, సోమారం, బూడిదపల్లి, ఆరెపల్లి, వెన్నంపల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఏళ్ల తరబడి వేచి చూస్తున్న ప్రజల కల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో బుధవారం నెరవేరింది. ఎన్నికలలో భాగంగా ఎక్లాస్‌పూర్, వెన్నంపల్లి మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తానని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని, ఆ మాట ప్రకారం బస్సు ప్రారంభించి మాట నిలుపుకున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సు హుస్నాబాద్ నుంచి సుందరగిరి, దుద్దెనపల్లి, ఎక్లాస్‌పూర్, వెన్నంపల్లి, కొత్తగట్టు మీదుగా హుజూరాబాద్ వెళ్లనుంది. బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రేమ్‌సాగర్, చల్లూరి రవిందర్, రఘుపతి, చోటే, రమేష్, సంపత్, శ్రీనివాస్, తిరుపతి, రాజు, సదానందం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



సీఎం, మంత్రి పొన్నం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గణేశ్‌నగర్, మార్చి 13: రాష్ట్ర కేబినెట్‌లో 16 కులాలకు సంబంధించిన వివిధ రకాల కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుల చిత్రపటాలకు బుధ వారం క్షీరాభిషేకం చేశారు. ఇందిరాచౌక్‌లో కాంగ్రెస్ నేతలు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు బోనాల శ్రీనివాస్, రోళ్ళ సతీష్, నాగుల సతీష్, హైమద్ అలీ, సిరిపురం నాగప్రసాద్, ఖాన్ పెల్లి కీర్తి కుమార్, మాలోతు మహాలక్ష్మి, సిరికొండ శివప్రసాద్, కటకం కృష్ణ పాల్గొన్నారు.

●రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ గీత భవన్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘాల ప్రతినిధులు నరహరి జగ్గారెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, దారం జగన్నాథరెడ్డి, ఏడబోయిన శ్రీనివాస్‌రెడ్డి, చెన్నాడీ రాజేశ్వర్ రెడ్డి, అన్నం రజిత రెడ్డి, న్యాలకొండ ప్రసన్న రెడ్డి, గుర్రం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

●పెరిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పెరిక సంఘం మాజీ అధ్యక్షులు కర్రె సురేందర్, కార్పొరేషన్ సాధన సమితి కో కన్వీనర్ ఎర్రంశెట్టి మునిందర్ పాల్గొన్నారు.

●ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిగురు రవీందర్ జెడ్పీటీసీ చిగురు మామిడి హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు బండారి నరేందర్ రాంనగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, రామ చంద్రపురం కాలనీ అధ్యక్షుడు జడగల రాజయ్య బండారి శ్యామ్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

●**కరీంనగర్ అర్బన్:** కార్పొరేషన్ల ఏర్పాటుతో ఆర్థిక సమానత్వం సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులుగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

●**సుభాష్‌నగర్:** రెడ్డి, వైశ్య కార్పొరేషన్ల ఏర్పాటుపై ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు హర్షం వ్యక్తం చేశారు.

●ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కనకయ్య హర్షం వ్యక్తం చేశారు.

●**హుజూరాబాద్:** రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

●**జమ్మికుంట:** మోత్కులగూడెం చౌరస్తాలో మున్నూరుకాపు కులస్థులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, శ్రీనివాస్, కౌన్సిలర్లు పొనగంటి విజయలక్ష్మి, పొనగంటి సారంగం పాల్గొన్నారు.

●**జమ్మికుంట రూరల్:** జమ్మికుంట ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షుడు చందా రాజు, పట్టణ అధ్యక్షులు కెఆర్‌వి నరసయ్యల ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బచ్చు భాస్కర్, మాజీ మండల, పట్టణ అధ్యక్షులు గుండా తిరుపతి, అయిత మహేష్ ప్రవీణ్‌కుమార్, యాంశాని రమేష్, మంచాల రాంబాబు, దొడ్డ శ్యామ్, ఆకుల నరేష్ పాల్గొన్నారు.

●**మానకొండూర్:** మానకొండూర్‌లో మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు రామిడి తిరుపతి, గొశెట్టి సత్యం, దొగ్గలి శ్రీనివాస్, పప్పాల శ్రావణ్, జవ్వాజి మహేందర్, మాదాసు భాస్కర్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా క్రీడాకారిణులు

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి 13: జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈనెల 9,10 తేదీల్లో సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్, సీనియర్ పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభచాటిన క్రీడాకారిణీలు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. సబ్ జూనియర్ విభాగంలో తీగల విశాల్, 53 కిలోల విభాగంలో కాంస్య పతకం, జూనియర్ విభాగంలో నవీన్‌కుమార్ 120 కిల్లో కెటగిరి బంగారి పతకం, తుడి సిరిచందన, మహిళ సీనియర్ విభాగంలో స్ట్రాంగ్ ఉమెన్ అవార్డును గెలుచుకొంది. వీరందరు జాతీయ పోటీలకు ఎంపికయ్యారని కోచ్ బి మల్లేశం తెలిపి వారిని అభినందించారు.

రెగ్యులర్ డీఎంహెచ్‌వోను నియమించాలి

సుభాష్‌నగర్, మార్చి 13: జిల్లాకు రెగ్యులర్ డీఎంహెచ్‌వోను నియమించాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు రెగ్యులర్ డీఎంహెచ్‌వోగా డాక్టర్ వెంకటరమణను ప్రభుత్వం నియమించిందన్నారు. కానీ ఆయన వర్క్ ఆర్డర్‌పై మూడు సంవత్సరాలుగా వరంగల్‌లో విధులు నిర్వహిస్తున్నాడని ఆరోపించారు. ఇంచార్జి డీఎంహెచ్‌వోలు తీసుకుంటున్న నిర్ణయాలవల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. సమావేశంలో ఇంజం వెంకటస్వామి, దండు అంజయ్య పాల్గొన్నారు.

వారాల ఆనంద్‌కు అవార్డు

కరీంనగర్ కల్చరల్, మార్చి 13: జిల్లాకు చెందిన రచయిత, కేంద్రసాహిత్యఅకాడమీ అవార్డు గ్రహీత వారాల ఆనంద్ బుధవారం హైదరాబాద్‌లో స్టార్ హాస్పిటల్ వారు అందించే స్టార్ సెలబ్రిటీ అవార్డు-2024ను అందుకున్నారు. ఆసుపత్రి బాధ్యులు ఈ అవార్డును ఇచ్చారు. ఆనంద్ కిడ్నీ ట్రాన్స్‌పరెంట్ ఆపరేషన్‌లో భాగంగా కిడ్నీని దానం చేసిన ఆనంద్ సతీమణి ఇందిరను సన్మానించారు. ఆపరేషన్ జరిగిన పిదప కూడా ఆత్మవిశ్వాసంతో సాహిత్యరంగంలో కృషి చేస్తున్న ఆనంద్ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రేరణగా నిలిచారని అన్నారు. నానక్‌రాంగూడలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్లు గందె శ్రీధర్, మాలకొండయ్య, రమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యం కేసులో ఒకరికి శిక్ష

కరీంనగర్ క్రైం, మార్చి13: విద్యుత్ చౌర్యం కేసులో జమ్మికుంట మండలం కొత్తపల్లికి చెందిన ఎండీ మహ్మద్‌కు కరీంనగర్ మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీవాణి 2,332 రూపాయల జరిమానా లేదా 3 నెలల సాధారణ జైలుశిక్ష విధించినట్లు కరీంనగర్ ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ శ్రీలక్ష్మి తెలిపారు. సమావేశంలో కరీంనగర్ ట్రాన్స్‌కో విజిలెన్స్ హెడ్‌కానిస్టేబుల్ ఇంతియాజ్ మహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాలకు జిల్లావాసుల ఎంపిక

కరీంనగర్ కల్చరల్, మార్చి 13: తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాలకు జిల్లా వాసులు ఎంపికయ్యారు. కరీంనగర్‌కు చెందిన కవి, విమర్శకుడు దాస్యం సేనాధిపతి, కేవీ సంతోష్‌బాబు, మాడిశెట్టి గోపాల్, కాలమిస్టు, రచయిత, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి ఎంపికయ్యారు. విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ తంగెడ కిషన్‌రావు బుధవారం ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈనెల 20న విశ్వవిద్యాలయంలో పురస్కారం అందించనున్నారు.

రేపు బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంత్రికి సన్మానం

సుభాష్‌నగర్, మార్చి 13: బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆత్మీయ సన్మానం నిర్వహించనున్నట్లు ఐక్యవేదిక కన్వీనర్ వైద్యుల అంజన్‌కుమార్ తెలిపారు. బుధవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పారమితలో వీడ్కోలు సంబరాలు

కరీంనగర్ టౌన్, మార్చి 13: మంకమ్మతోట పారమిత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇ ప్రసాదరావు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు అలరించాయి. డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేష్, అనుకర్‌రావు, వినోద్‌రావు, వియుఎంప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా భీమనాతి శారద

కరీంనగర్ అర్బన్, మార్చి 13: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా కరీంనగర్‌కు చెందిన భీమనాతి శారదను నియమిస్తూ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని సంవత్సరాలుగా సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, మహిళ సాధికారికతకు ఎంతో కృషిచేసిన శారద సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఆమెకు రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించారు.

రిటైర్డ్ ఉద్యోగి హత్య కేసులో తొమ్మిది మంది అరెస్టు

వరంగల్ క్రైం, మార్చి 13: రిటైర్డ్ ఉద్యోగి హత్య కేసులో తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం కేయూ స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి వెల్లడించారు. ఈ హత్యకు సూత్రధారి మృతుడి సతీమణి లక్ష్మి. అరెస్టు అయిన వారిలో నలుగురు మైనర్లు ఉన్నారు. సింగరేణిలో రిటైర్డ్ ఉద్యోగి అయిన గజెల్లి పోశం(70) తన భార్య లక్ష్మితో కలిసి కరీంనగర్‌లో అద్దె ఇంట్లో ఉంటున్నారు. వీరికి తరచూ గొడవలు జరిగేవి. దీంతో లక్ష్మి హైదరాబాద్‌లోని అనాథాశ్రమానికి వెళ్లగా పోశం హనుమకొండ కుమార్ పల్లిలో ఉంటున్న కూతురు ఇంట్లో ఉంటున్నారు. ఇటీవల లక్ష్మి తిరిగివచ్చి కరీంనగర్ అద్దె ఇంట్లో ఉంటోంది. పోశం కరీంనగర్ వెళ్లి భార్యతో గొడవ పడేవాడు. హనుమకొండలో ఉన్న స్థలం అమ్ము తానని ఇబ్బంది పెట్టేవాడు. భరించలేని లక్ష్మి తన భర్త పోశంను చంపాలని నిర్ణయించుకుని తన ఇంటి పక్కన ఉన్న యువకుడిని సంప్రదించి డబ్బు ఆశచూపింది. డబ్బు ఆశతో ఎనమిది మంది ఈనెల 11న సోమవారం స్థలం కొనుగోలు చేస్తామని నమ్మబలికి కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మదుతండా ప్రాంతానికి పోశంను తీసుకువెళ్లి మద్యం తాగించి కొట్టి చంపారు. పోలీసులు విచారణ చేపట్టి మృతుడి భార్య లక్ష్మితో పాటు, రామ్‌చరణ్, మహేందర్, వినయ్, గణేష్ నలుగురు మైనర్లను అరెస్టు చేశారు.

ఇంటర్ విద్యార్థుల హుషారు







ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తికావడంతో బుధవారం విద్యార్థులు ఉత్సాహంగా కనిపించారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులతో కలసి గ్రామాలకు బయలుదేరి వెళ్లారు.
- ఆంధ్రజ్యోతి, స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, కరీంనగర్

యువతుల ఆరోగ్యంపై అవగాహన సదస్సు

హుజూరాబాద్, మార్చి 13: హుజూరాబాద్ పట్టణంలోని మాతృశ్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రతిమ వైద్య, విజ్ఞాన సంస్థ ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు బోయినపల్లి మాధవి బుధవారం యువతుల ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు రమ్య, శ్రీలేఖ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, కరస్పాండెంట్ ఇంద్రసేనారెడ్డి, నర్సింహారెడ్డి, కౌశిక్ పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలి

హుజూరాబాద్, మార్చి 13: తపాలా శాఖ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పెద్దపల్లి తపాల శాఖ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ హాల్‌లో తపాలాశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తపాలా శాఖలో ఉన్న స్కీమ్‌ల గురించి ప్రజలకు వివరించారు.

జీరో బిల్లు రాని వారు ఆందోళన చెందొద్దు

జమ్మికుంట రూరల్, మార్చి 13: జీరో బిల్లు రాని వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిజిఆర్ఎఫ్ చైర్మన్ తిరుమలరావు అన్నారు. బుధవారం జమ్మికుంట మండలం తనుగులలో సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీరో బిల్లులు రాని వారు ట్రాన్స్‌కో అధికారులు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు తెల్ల రేషన్‌కార్డు, గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్న రసీదు చూపించాలని, వెంటనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో డీఈ లక్ష్మారెడ్డి, ఏడి రాజేందర్, ట్రాన్స్‌కో అధికారులు సురేశ్వరచారి, రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి : ఏసీపీ

ఇల్లందకుంట, మార్చి 13: రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏసీపీ శ్రీనివాస్‌జీ అన్నారు. బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లతో ఏసీపీ శ్రీనివాస్‌జీ ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరైనా అసభ్యకరమైన పోస్టులు పెడితే ఊరుకునేది లేదని, శాఖపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రూరల్ సీఐ కిశోర్, వీణవంక ఎస్‌ఐ తోట తిరుపతి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చిగురుమామిడి,మార్చి 13: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఆర్డీవో మహేశ్వర్ పంపిణీ చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చెక్కుల పంపిణీ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. బొమ్మనపల్లి, సుందరగిరి గ్రామాల ఎంపీటీసీలు మిట్టపల్లి మల్లేశం, మేడబోయిన తిరుపతి మాట్లాడుతూ కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన తులం బంగారం ఇవ్వాలన్నారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరుగడంతో అధికారులు సర్దిచెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత-శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, తహసీల్దార్ ఇప్పా నరేందర్, ఎంపిడిఓ మధుసూదన్ అన్ని శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

నారాయణపూర్ ఎడమ కాలువకు నీటి విడుదల

గంగాధర, మార్చి 13: నారాయణపూర్ రిజర్వాయర్ ఎడమ కాలువకు బుధవారం ఎల్లంపల్లి నీటిని విడుదల చేశారు. ఆదివారం నుంచి ఎల్లంపల్లి జలాలను నారాయణపూర్ రిజర్వాయర్‌లో నింపుతున్నారు. నాలుగు రోజులకు రిజర్వాయర్‌లో నీటి లెవల్ పెరగడంతో ఎడమ కాలువ గేట్లు,డి1 గేటును అధికారులు ఎత్తి నీరు విడుదల చేశారు. ఇవరవై రోజులుగా నీటికోసం ఎదురు చూసిన రైతులు కాలువ గేట్లు ఎత్తడంతో నెర్రలు వేసి మడులను తడుపుతున్నారు. ఎట్టకేలకు అధికారులు నీరు విడుదల చేయడంతో పంటలకు జీవం పోసినట్లుందని రైతులు అంటున్నారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

● ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, మార్చి13: గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తుందనిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని దేశ్‌రాజ్‌పల్లిలో రూ.10లక్షలతో నిర్మాణం చేపట్టే సీసీ రోడ్డుకు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పట్నాల కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కోల రమేశ్, మ్యాన మురళీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దేశ్‌రాజ్‌పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

● సంక్షిప్త సమాచారం..

●గణేశ్‌నగర్: శర్మనగర్‌లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బాలిక పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినిలకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి దుప్పటపల్లి మురళి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు వి.సుస్మిత, ఎ.సునీతపాల్గొన్నారు.

●కరీంనగర్ కల్చరల్: దేవాదాయశాఖ పరిధిలోని సాయినగర్ విజయగణపతి సాయిబాబా దేవాలయ హుండీలను శుక్రవారం ఉదయం 10 గంటలకు లెక్కించేందుకు సహాయ కమీషనర్ ద్వారా అనుమతి పొందినట్లు ఆలయ ఈఓ ఎండపెల్లి మారుతి ఒక ప్రకటనలో తెలిపారు.

●కరీంనగర్ కల్చరల్: కేంద్రసాహిత్య అకాడమీ న్యూఢిల్లీలో ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్-2024 పేరుతో నిర్వహిస్తున్న ప్రపంచ స్థాయి సాహిత్యోత్సంలో కరీంనగర్‌కు చెందిన రచయిత అన్నవరం దేవేందర్ బుధవారం తన కవితను వినిపించారు. నర్సీ మెహతా సభా ఘర్‌లో బీహారీ కవి మృత్యుంజయసింగ్ అధ్యక్షతన 21వ శతాబ్దపు భారతీయ కవిత్వం అనే సదస్సులో ప్రశ్న అనే శీర్షికతో కవితను ఆంగ్లంలోనూ, తెలుగులోనూ వినిపించారు.

●కరీంనగర్ కల్చరల్: జిల్లా శాలివాహన (కుమ్మరి) సంఘం ఆధ్వర్యంలో బుధవారం తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘ కార్యాలయంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు నార్లాపురం చంద్రమౌళి, కోరెపు సత్యనారాయణ, వంగపల్లి నారాయణ, ఎం చంద్రయ్య, లక్ష్మీనారాయణ, లక్ష్మీరాజం, కనకయ్య, రవి, శ్రీనివాస్, చంద్రశేఖర్, వినోద్, కులబాంధవులు పాల్గొన్నారు.

●భగత్‌నగర్: నూతన విద్యావిధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. బుధవారం నగరంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ప్రైవేటీకరణ కోసమే నూతన విద్యావిధానాన్ని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామారపు వెంకటేష్ పాల్గొన్నారు.

●కరీంనగర్ క్రైం, మార్చి 13 : నగరంలోని రెండో ఠాణా పరిధిలో బుధవారం సాయంత్రం కేంద్ర బలగాలతోపాటు స్థానిక పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నైపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ఎలాంటి అవాంఛనీయ గటనలు చోటు చేసుకోకుండా చర్యల్లో భాగంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి భరోసా కల్పిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఫ్లాగ్‌మార్చ్‌లో సీఐఎస్ఎఫ్ బలగాలతో పాటు కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్, మూడో ఠాణా సీఐ వై చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

●సుభాష్‌నగర్: కరీంనగర్‌లో కేసీఆర్ నిర్వహించింది కదనభేరి కాదని, కపటభేరి అని ప్రజామిత్ర ప్రొగ్రెసీవ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రజామిత్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

● సైదాపూర్: పెరిక పురగిరి క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదించడం పట్ల సైదాపూర్ మండలంలోని పెరికపల్లి గ్రామంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు శ్రీనివాస్, రాములు, రవీందర్, సుధాకర్, దేవేందర్, మల్లయ్య, కుమార్, రమేష్ పాల్గొన్నారు.

● తిమ్మాపూర్: అలుగునూర్‌లో గల ఐదు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణపక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ రూరల్ సీడీపీఓ సబితా హాజరయ్యారు.

● సైదాపూర్: ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని హుజూరాబాద్ మండలం సింగాపూర్ వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు లస్మన్నపల్లిలో ర్యాలీ నిర్వహించారు.

● సైదాపూర్: మండలంలోని అమ్మనగుర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేస్తే అడ్డుకుంటామని గ్రామ బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. గోనెల శ్రీనివాస్, అందే రాజు, తిరుపతి, పర్శరాములు పాల్గొన్నారు.

● జమ్మికుంట: జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో దానాపూర్ ఎక్స్‌ప్రెస్ ఆగడం పట్ల బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎరబెల్లి సంపత్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, జీడి మల్లేష్ పాల్గొన్నారు.

● వీణవంక: మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీషు మీడియం పాఠశాల, మామిడాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ మనోజ్ కూమార్, ప్రధానోపాధ్యాయులు సుద్దాల శోభారాణి, ఎంపీటీసీ మూల రజిత పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● గన్నేరువరం: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● వీణవంక : మండలంలోని ఎల్బాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ చేపట్టారు. డీఈవో జనార్ధన్‌రావు హాజరయ్యారు.

● వీణవంక: మండలంలోని కనపర్తి గ్రామంలో జనావాసాల్లోకి జింక రావడంతో గ్రామస్థులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు గ్రామానికి చేరుకుని కరీంనగర్‌కు తరలించారు.

● హుజూరాబాద్‌రూరల్: జూపాక ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రూపిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.

● చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్ర మానికి ఎంపిపి చిలుక రవీందర్, ప్రిన్సిపాల్ కోల రమేశ్ పాల్గొన్నారు.

● చొప్పదండి: చొప్పదండికి చెందిన గౌడ సంఘం నాయకులు మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 17నుంచి 20 వరకు నిర్వహించే శ్రీ రేణుక ఎల్లమ్మ పట్నాలు నిర్వహించనున్నారు.

● చొప్పదండి: చొప్పదండిలోని శ్రీ శివకేశవ ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జాతర జరుగనుంది. ప్రతి ఏటా శివరాత్రి నుంచి ఉత్సవాలు ప్రారంభమై పంచమి రోజున జాతర జరుగుతుంది.

● గంగాధర: సమాజాభివృద్ధిలో పాఠశాల విద్య కీలకమని ఎంఈవో వేణుకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరమల్యాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభను నిర్వహించారు.

● శంకరపట్నం: ప్రభుత్వం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప అన్నారు.

● హుజూరాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లోని కవయిత్రి మొల్లమాంబ విగ్రహం వద్ద బుధవారం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక పాల్గొన్నారు.

● వీణవంక: మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన ఈద ప్రేమసాగర్‌రెడ్డి శైలజ దంపతులు దాదాపు లక్ష రూపాయల విలువ చేసే సీతారామలక్ష్మణ విగ్రహాలను సీతారాములకల్యాణం కోసం బహూకరించారు.